సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
బుధవారం 26 జూన్ 2024
పేజీలు : 8

# పందెం వాగు నాలాను పర్యటించిన అధికారులు



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 25): పందెం వాగు నాలా ఇబ్బందుల గురించి ది సిటిజన్స్ కౌన్సిల్ వారు ఇచ్చిన వినతిపత్రంపై స్పందంచి మంగళవారం మణికొండ మున్సిపల్‌లోని తానాషా నగర్ హుడాకాలనీ దగ్గర ఉన్న అంబుయన్స్ కోర్టు యార్డు బహుళ అంతుస్తుల సముదాయం నుండి ఎంప్లాయిస్ కాలనీ దగ్గర ఉన్న పందెం వాగు నాలా వరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పైప్‌లైన్ పనులను రిజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపల్ సంఘానికి ఏకైక మురుగునీరు పారే వ్యవస్థ పందెం వాగు నాలా కావడంతో నాలాని బాక్స్ డ్రైన్ రూపంలో ఆధునికరణమరియు అభివృద్ధి చే యకుండా బహుళ అంతస్థుల నుండి వచ్చే మురుగు నీరుని మణికొండ మున్సిపల్ వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమస్యను తప్పకుండా పై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, ఉపాధ్యాక్షులు లక్ష్మణరావు, కార్యదర్శి ఆరిఫ్, ఉపకార్యదర్శి ఉపేందర్‌నాథ్‌రెడ్డి, కోశాధికారి దిలిప్, హుడాకాలనీ అధ్యక్షులు రాజశేఖర్, ఎంప్లాయిస్ కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, డి.ఈ. జ్యోతి, పబ్లిక్ హెల్త్ సూపరిడెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 25): దౌల్తాబాద్ మండలం లో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలని, పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, జూనియర్ కళాశాల, గోకాఫసల్ వాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దేవర ఫసల్ వాద్ ప్రాథమి కోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల లో పెండింగ్ ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో నాణ్యత కలిగి ఉండాలని. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యు ద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ క్లాసు రూమ్స్, టాయి లెట్స్, రన్నింగ్ వాటర్, కిచెన్ షెడ్,త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, పాన్స్, లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. బోర్ ల మర మ్మతులు వస్తే వెంటనే మరమతులు చే యినీచాలని, ప్రతి ఒక పాఠశాల భవనం పై నీరు నిలువ కుండ చర్యలు తీసు కోవాలని ,ఉన్న నిధుల లోనే పనులు పూర్తి చేయాలనీ అధి కారులకు ఆదేశించారు. అనంతరం దౌల్తాబాద్ ఏం పి డి ఓ కార్యాలయం ను సందర్శించి పంచాయతి సెక్రటరి లు, పాఠశాలల ప్రదాన ఉపాద్యాయుల తో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ మీ పరిది లో ఉన్న పాఠశాలలకు సంబంధించిన పనులు మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్యాన్స్ , మేజర్, మైనర్ రిపేరు పెండింగ్ ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో విజయలక్ష్మి , తహసిల్దారు విజయకుమార్, ప్రదాన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

### సాధారణ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ అబ్దుల్లా బిన్ సాది



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 25):జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది అన్నారు. మంగళవారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో పురపాలక కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశ కార్యక్రమం చైర్ పర్సన్ అబ్దుల్లా సాది అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్, రోడ్లు,పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేసి నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. అలాగే రాబోయే పండుగల దృష్ట్యా బోనాలు వినాయక చవితి లాంటి పండగలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. అభివృద్ధి పనులకు రాబోయే పండగల కార్యచరణకు 65 లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించారు. అందులో భాగంగా ఎనిమిది లక్షల రూపాయలను ఎర్రకుంటలో అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు. ప్రతి వార్డులోని కౌన్సిలర్లు తమ యొక్క విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి,మేనేజర్ నిర్మల,కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఫరానాజ్, కౌన్సిలర్లు పుష్పమ్మ, కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, షేక్ అఫ్జల్ ఫమీద, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ★ జిల్లా కలెక్టరేట్ ముందు కార్మికుల ధర్నా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 25): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు సిఐటియు యూనియన్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలైన మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, ట్రాక్టర్ నిర్వహణ, ఎలక్ట్రిషన్ నిర్వహణలో అనేక మరణాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో కొన్ని గ్రామాలలో ఐదు నుంచి ఆరు నెలలు కొన్ని గ్రామాలలో ఎనిమిది నుండి పది నెలల పెండింగ్ వేతనాలు ఉన్నాయని పేర్కొన్నారు. వేతనాలు లేక పంచాయతీ ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లింపు అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 51ని సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని,ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలని అన్నారు. పంచాయతీ ఉద్యోగులు అందిరికీ ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని, దహన ఖర్చులకు పదివేల నుండి 20వేల రూపాయలకు పెంచాలని పీఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో జిల్లా కోశాధికారి ఉన్నీకృష్ణా, గ్రామపంచాయతీ జిల్లా నాయకులు సుధాకర్, సుగుణ, ఆరోగ్యం లక్ష్మయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# ఆధునిక కవులు నవ్యతలోను ముందున్నారు

**కవి ముకుంద రామారావు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆధునిక కవులు అనుకరణలోనే కాదు తమదైన నవ్య కల్పన లోను ముందంజలోనే ఉంటున్నారని ప్రముఖ కవి, అనువాదకులు వై. ముకుంద రామారావు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పరిణత వాణి ప్రసంగం చేస్తూ వలస పోయిన మందహాసం అనే కవితా సంపుటి నుంచి మొదలుకొని ఇప్పటివరకు ఎనిమిది కవిత సంపుటాలను వెలువరించాలని తెలిపారు. అనువాదం పై ఆసక్తి కలిగి దేశ దేశాలు తిరిగి సాహిత్య అధ్యయన అనుభవాన్ని ఆయా దేశాల గ్రంథాలయాల్లో సమకూర్చుకున్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని 1911 నుంచి నోబెల్ బహుమతి గ్రహీతల కవిత్వాన్ని , కవుల పరిచయాన్ని తెలుగులో అందించానని ముకుంద రామారావు తెలిపారు ఆంగ్ల, హిందీ, బెంగాలీ భాషలలో ఉన్న పరిచయం ,పరిజ్ఞానం సహాయంతో దేశ దేశాలకు చెందిన వేల మంది కవులను వారి కవిత్వాన్ని తెలుగులోకి తీసుకురాగలగడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరు శివారెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ.. పరిణత వాణి ప్రసంగాల మూలంగా ఆయా కవి పండితుల ముఖతః వారి జీవితాన్ని గురించి వినడం అరుదైన అవకాశమని తెలిపారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతం ఉపన్యాసం చేస్తూ.. ముకుంద రామారావు ఒక చేత మౌలిక తెలుగు కవిత్వాన్ని ,మరో చేత వివిధ భాషల్లోని ప్రపంచ అనువాద సాహిత్యాన్ని అందించిన సవ్యసాచి అని అన్నారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మా నాయక్ కార్యక్రమ సమావేశ కర్తగా వ్యవహరించారు.

# నివాసాలలో అందమైన చెరువుల నిర్మాణంపై ఆసక్తి

**• సహజ సౌందర్యానికి కేరాఫ్ అడ్రస్ • ఈ నయా ట్రెండ్‌కు ఆదరణ**

**• ఆక్వా స్టూడియోఎక్స్ వ్యవస్థాపకుడు, చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్**



హైదరాబాద్, జూన్ 2024: ఉన్నత స్థాయి నివాసాలలో అందంగా చెరువులను నిర్మించే నయా ట్రెండ్‌కు ప్రాధాన్యత పెరుగుతోందని ఆక్వా స్టూడియోఎక్స్ వ్యవస్థాపకుడు, చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్ తెలిపారు. విల్లాలలో ఈ చెరువులు పరిసరాలకు ప్రశాంతతను చేకూరుస్తున్నాయని తెలిపారు. చెరువులు సౌందర్యం, వినోదం, పర్యావరణంతో పాటు ఆస్తి విలువను పెంచుతుందన్నారు. చెరువులు అందమైన పరిసరాలు, ప్రశాంతత, సామరస్య భావాన్ని తెస్తుందన్నారు. వాటర్ ఫాల్స్ శబ్దం, చెరువు ఇది ఓదార్పు వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఇది సరైన ప్రదేశం అవుతుందన్నారు. నీరు పక్షులు, సీతాకోక చిలుకలు, ఇతర జంతుజాలాన్ని ఆకర్షిస్తుందన్నారు. ఇది ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని ఏర్పరుస్తుందన్నారు. ఫొటోగ్రఫీకి అవకాశం ఇస్తుందన్నారు. చెరువులు వేడి వాతావరణంలో గాలిని చల్లబరచడం, తేమను జోడించడం ద్వారా వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు. ఆదర్శవంతంగా చెరువు పరిమాణం వంద చదరపు అడుగుల మధ్య ఉంటుందన్నారు. విశాలమైన చెరువు కోసం వెయ్యి నుంచి రెండు వేల ఐదు వందల చదరపు అడుగులు అవసరమన్నారు. చెరువును నిర్మించడానికి అయ్యే ఖర్చు పరిమాణం, డిజైన్, ఉపయోగించిన పదార్థాల ఆధారంగా మారుతుందన్నారు. చిన్న చెరువులకు రూ. 3 లక్షల వరకు, పెద్ద, మరింత విస్తృతమైన డిజైన్‌లకు రూ. 25 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. చెరువు పరిమాణం, చేపల



సంఖ్య, ఇతర సామాగ్రి ఆధారంగా అదనపు నెలవారీ నిర్వహణ ఖర్చు కొన్ని వేల రూపాయలు ఉంటుందన్నారు. పెరట్లో చెరువు కావాలనుకునే వారి కోసం.. ఇంటిగ్రేటెడ్ జలపాతంతో కూడిన గార్డెన్, రంగురంగుల చేపల పెంపకం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. కోయి చేప, జలపాతం రెండూ గార్డెన్ వాతావరణాన్ని మెరుగుపరుస్తాయన్నారు. చెరువులో సమతుల్య పర్యావరణ వ్యవస్థకు మద్దతుగా నిలుస్తుందన్నారు. రాళ్ళు, రాతి మార్గాలు, జల మొక్కలు, చెట్లు, పొదలు, పువ్వులు, నీటి అడుగున లైటింగ్, వడపోత వ్యవస్థలు, చెరువులో అమర్చిన ఎయిరేటర్లు సహజ సౌందర్యాన్ని అందిస్తాయని తెలిపారు. చెరువులను నిర్మించడం, నిర్వహించడంలో మొక్కలను జాగ్రత్తగా ఎంపిక చేయడం, కచ్చితమైన ప్రణాళిక, అమలుపై ఆధారపడి ఉంటుందన్నారు. బ్యాక్టీరియా, సహజ క్లారిఫైయర్‌లను ఉపయోగించడం కూడా నీటి స్పష్టతను నిర్వహిం చడానికి సహాయపడుతుందని తెలిపారు. వ్యూహాత్మకంగా ఉంచిన రాళ్ళు, పచ్చదనం చెరువు సహజ రూపాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. చేపలకు దాగి ఉండే ప్రదేశాలను అందిస్తాయ న్నారు. ఇవి నీటి



ఉష్ణోగ్రతను నిర్వహించడంలోనూ చెరువు చుట్టూ కోతను తగ్గించడంలోనూ సహాయపడతాయని పేర్కొన్నారు. చెరువును నిర్వహణలో శిథిలాలను తొలగించడం, మొక్కలను కత్తిరించడం, నీటి నాణ్యత, వడపోతపై నెలవారీ తనిఖీలు, వారపు పనులు చాలా అవసరమన్నారు. కుటుంబ సెలవులకు వెళ్లినప్పుడు ఇంట్లో చెరువు గురించి ఆందోళన అవసరం లేదన్నారు. మొత్తం కుటుంబం దూరంగా ఉన్నప్పటికీ.. కచ్చితమైన ప్రణాళిక, ఆహారం, వడపోత కోసం టైమర్‌ల వంటి ఆటోమేటెడ్ సిస్టమ్‌లను అమలు చేయడం ద్వారా చెరువును నిర్వహించవచ్చని తెలిపారు. ఒక దశాబ్దానికి పైగా అనుభవంతో వందలాది ప్రాజెక్టులు చేస్తూ.. ఇటీవల మై హోమ్ అంకురాలో వాటర్ ఫాల్స్ కోయి చెరువును అద్భుతంగా రూపొందించామని తెలిపారు. ఉత్కంఠభరితమైన వాటర్ బాడీ కచ్చితమైన హార్డ్ స్కేపింగ్, గార్డెన్ రూపొందించడానికి అపారమైన నైపుణ్యం, కృషి ప్రతిబింబిస్తుందన్నారు. ఆక్వా స్టూడియోఎక్స్ క్రిస్టల్ క్లియర్ నేచురల్ కోయి చెరువులను రూపొందించడంలో ప్రత్యేకత కలిగి ఉన్నామన్నారు. నివాసితులు, సందర్శకులు మై హోమ్ వద్ద విల్లాను అలంకరించే నిర్మలమైన అందాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.

# ఈనెల 28న రవీంద్రభారతిలో 'మన్యం వీరుడు - అల్లూరి సీతారామరాజు' ప్రీమియర్ షో



హైదరాబాద్, జూన్ 2024: భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో డ్యాన్స్ థియేటర్ ప్రొడక్షన్‌లో రూపుదిద్దుకున్న 'మన్యం వీరుడు – అల్లూరి సీతారామరాజు' ప్రీమియర్‌ను ఈనెల 28వ తేదీన రవీంద్రభారతిలో ప్రదర్శించనున్నారు. రాత్రి ఏడు గంటలకు ఈ ప్రదర్శన ఉంటుంది. అందరికీ ఆహ్వానం కలదు. భారతదేశ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో 'మన్యం వీరుడు – అల్లూరి సీతారామరాజు' ఒకరు. ఆ మహోన్నత వ్యక్తి ధైర్యసాహసాలు, స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని, భరతమాత పట్ల సాటిలేని ప్రేమను సజీవంగా తీసుకువచ్చే ఒక ప్రయత్నమే ఇది. ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారిణి, పండితురాలు, వక్త, రచయిత్రి, జాతీయ అవార్డు గ్రహీత ఆనంద శంకర్ జయంత్ దర్శకత్వం వహించారు. డ్యాన్స్ థియేటర్ నిర్మించిన ఈ జీవిత కథ 45 నిమిషాలు ఉంటుంది.

# శుభాకాంక్షలు



సారిపల్లి కొండ ల్ రావు పుట్టిన రోజు వేడుకలు సనత్ నగర్ స్వగృహం లో ఘనంగా జరిగాయ్. పలు సంస్థలు కళా కారులు పారి శ్రామిక వేత్తలు కలసి శుభకాంక్షలు తెలిపారు :ముషీరాబాద్/మేజర్ న్యూస్

## ఘర్ ధడక్నే దో' కాంపెయిన్ ప్రారంభించిన ఎవాస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ నిర్మాణ సామగ్రి కంపెనీ ఇన్ఫ్రా.మార్కెట్, డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డి2సి) బ్రాండ్ ద్వారా 'ఘర్ ధడక్నే దో' కాంపెయిన్ ప్రారంభించినట్టు ప్రకటించింది. గృహిణులు, వారి గృహాల మధ్య వేళ్ళూనుకున్న బలమైన సంబంధం సారాన్ని గుర్తిస్తూ, మనలాగే మన ఇళ్ళుకూడా శ్వాసిస్తాయి, జీవిస్తాయన్న వాస్తవాన్ని ఈ కాంపెయిన్ వేడుకచేస్తోంది. మనకెంతో ఇష్టమైన కుటుంబ సభ్యుల పట్ల మనం చూపించే అదే సంరక్షణ, దీక్షలతోనే ఇంటిని కూడా చూసుకోవడమనే ఆలోచన లక్ష్యంగానే ఇది సాగుతుంది. గృహిణులు ఇంటిలో మూలమూలల నుంచి సాహచర్యం, సౌఖ్యం పొందుతూ వారి జీవితకాలంలో గణనీయకాలం ఇంటిలోనే గడుపుతారన్న విషయాన్ని ఎవాస్ గుర్తిస్తోంది. గుండెల నిండా ఆప్యాయతతో, వారు వారి ఇళ్ళని తమ పిల్లల్లా, కుటుంబ సభ్యునిలా లేదా స్నేహితునిలా చూసుకుంటారు. ప్రత్యేక సందర్భాలకి వాళ్ళని తయారు చేసినట్టే, భావావేశపరంగా ఇళ్ళతో ఎన్నో బంధాలు ఏర్పరుచుకుంటామన్న విషయాన్ని గుర్తిస్తూ, మన ఇళ్ళని మెరుగుపరుచుకోడాన్ని, ప్రత్యేకశ్రద్ధ వహించడాన్ని ఎవాస్ ప్రోత్సహిస్తుంది. గృహిణులకి సాధికారత కల్పిస్తూ, పూర్తిశ్రేణి గృహపునరుద్ధరణ ఉత్పత్తుల్ని ఎవాస్ అందిస్తోంది, సౌఖ్యం, సౌందర్యం, నిర్వాహకతలు అందుబాటులోకి వచ్చేలా ఇళ్ళని మార్చుకోవడానికి ఈ ఉత్పత్తులు అవకాశం కల్పించి, ఇళ్ళనికూడా జీవం ఉట్టిపడే ప్రాణుల్లా బదలాయిస్తాయి, ఎందుకంటే, మనం ఇంటిని ప్రేమిస్తే, అదికూడా మనల్ని ప్రేమిస్తుంది. ప్రతి గృహిణిలోనూ ఈ మనోభావాన్ని ప్రేరేపించడానికి ఎవాస్, ప్రముఖ నటీమణులు శిల్పా షెట్టి, జెనిలియా దేశ్?ముఖ్?లతో చేతులు కలిపింది. మీ గృహాలని మీ స్వంత కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం ప్రాముఖ్యతపై ఈ భాగస్వామ్యం దృష్టిపెడుతుంది.????ఈ కాంపెయిన్ లో అసలు సందేశం 'ఘర్ ధడక్నే దో' గురించి వివరిస్తూ ఇన్ఫ్రా.మార్కెట్, సహ వ్యవస్థాపకులు ఆదిత్య శర్మా మాట్లాడుతూ, "ఇల్లు అనేది కేవలం భౌతికమైన స్థలం మాత్రమేకాదని, అది మన గుర్తింపుని ప్రతిఫలిస్తుందన్న ఆలోచనని మేం నమ్ముతాం. మనుషులు వారి ఇళ్ళతో పెంచుకునే భావావేశపరమైన సంబంధాన్ని మా కాంపెయిన్ వేడుక చేస్తుంది. వారి కలల వివాసాన్ని నిర్మించుకోడానికి ఎవాస్ వారి విశ్వాసనీయ భాగస్వామిగా నిలుస్తుందని ఇది చూపిస్తుంది" అన్నారు. పబ్లిక్స్ గ్రూపు పరిధిలోని, ప్రముఖ గ్లోబల్ క్రియేటివ్ ఏజెన్సీ బిబిహెచ్ ఈ కాంపెయిన్ ని రూపుదిద్దింది. గృహిణుల జీవితంలో ఇల్లు నిర్వహించే కీలక పాత్ర ప్రాముఖ్యాన్ని ఇది నొక్కిచెబుతుంది. మన ఇళ్ళ గురించి జాగ్రత్తవహించి, వాటిని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరాన్ని, మన జీవితంలో వాటి పాత్ర ప్రాముఖ్యత సారాన్ని ఇది తెలియజెబుతుంది.

## ఈ నెల 30న పీజేఆర్ స్టేడియంలో సహజ యోగ మహోత్సవం



చందానగర్,మేజర్ న్యూస్ : దైనందిన జీవితంలో తాము ఎదుర్కొంటున్న శారీరిక,మానసిక,భావోద్వేగ సమస్యలను పరిషరించుకుంటూ ఆధ్యాత్మికమైన సంతృాఎప్తిని పొందడానికి సహజ యోగ ద్వారా మెరుగుపరచుకోవచ్చని సహజయోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృాఎష్ణ అన్నారు.. మంగళవారం హుడా కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ రిలైజేషన్ టూర్ పేరుతో ఈ నెల 28 న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో,29 న నిజాం కాలేజీ గ్రౌడ్స్ లో,అదేవిధంగా 30 న చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సహజ యోగ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలు,విదేశాల నుండి సుమారు 500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కమిటీ అధ్యక్షులు గౌరు కృాఎష్ణ తెలిపారు.కాగా ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొనాలని దీనికి ఎలాంటి రుసుము లేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సహజ యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏం తమాషాగా ఉందా!

## పద్ధతి మార్చుకోకుంటే చర్యలు కఠినంగా ఉంటాయి

- నాగారం బీసీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్ చంద్రారెడ్డి
- అన్నం, సాంబార్ పరిశీలన. ఆహార పదార్థాల్లో పురుగులు
- వార్డెన్ పై చైర్మన్ గరం గరం



కీసర,మేజర్ న్యూస్: విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు, చెత్త వస్తున్నాయి ఏం తమాషాగా ఉందా విధుల్లో నిర్లక్ష్యం ఏంటని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి బిసి హాస్టల్ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకునేందుకు హాస్టల్ ఉంటుంటే వారికి పెట్టే ఆహారం విషయంలో ఏంటి నిర్లక్ష్యమని గద్దించారు. మీరు,మీ పిల్లలు ఇలాంటి ఆహారమే తింటారా హ...పద్ధతి మార్చుకోకుంటే చర్యలు కఠినంగా ఉంటాయని వార్డెన్ కి హెచ్చరించారు. వివరాల్లోకి వెళ్లితే... నాగారం బిసి హాస్టల్ లోని విద్యార్థులు మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు విద్యను అభ్యసించేందుకు పలు ప్రాంతాల నుండి ఉంటున్నారు. అసలే తల్లిదండ్రులకు దూరంగా ఉన్న ఆ విద్యార్థులకు సరైన భోజనం పెట్టాల్సిన వార్డెన్ తన వ్యక్తిగత స్వలాభం కోసం విద్యార్థులకు అందాల్సిన ఆహార పదార్థాలను వాడుకుంటునట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి. కాగా హాస్టల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన ఆహారంలో వార్డెన్ నిర్లక్ష్యంతో పురుగులు, చెత్త వస్తున్నాయి. ఇలా చాలా రోజులుగా జరుగుతున్న వార్డెన్ విధానం



మారకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంగళవారం బిసి హాస్టల్ ని చైర్మన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఫిర్యాదు వాస్తవంగా తేలడంతో వార్డెన్ ని ఫోన్లో వివరాలు అడిగి నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చైర్మన్ తో పాటు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు అకాల సురేష్ లతో పాటు తదితరులు ఉన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కాడ అధికారి వెంకట్ రెడ్డి

- కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 25)ః మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం లో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ కొడంగల్ నియోజకవర్గ కాడ అధికారి వెంకట్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి చేతుల మీదుగా 126 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా నీరుపేద కుటుంబాల మహిళలకు పెళ్లి కానుకగా ప్రభుత్వం ఆర్థిక సాయం చేయడం కొండంత అండ అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా చెక్కుల పంపిణీ ఆలస్యం కావడం జరిగింది అన్నారు. మిగతా లబ్ధిదారులకు కూడా త్వరలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి, ఎంపిటిసి మంజుల దస్తప్ప, మాజీ వైస్ ఎంపిపి బోడి వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, ప్రమోద్ రావు, మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణ, ఓలిగిరి మహిపాల్, ఏ మల్లేశం, తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ రవికిరణ్, చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసిలు పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తిరుపతిరెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 25)ః దౌల్తాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈనెల గుండెపోటు తో మరణించారు. ఈ సందర్భంగా కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తిరుపతి రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి మృతి దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ కొడంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ మాజీ వైస్ ఎంపీపీ బోడి వెంకటరెడ్డి ప్రమోద్ రావు జంగం వీరన్న ఎంపిటిసి మంజుల దస్తప్ప. కొడంగల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్. జగన్ సర్పంచ్ లు ఎంపిటిసి లు సర్పంచ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అభివృద్ధి పనులకు పట్నం సునితమ్మ శ్రీకారం

- వికారాబాద్, కోట్ పల్లి, బషీరాబాద్ మండలాల్లో పర్యటన



చైర్‌పర్సన్ సునితా రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 25)ః ఎన్నికల కోడ్ ముగియడంతో రేపటి నుంచి అభివృద్ధి బాట పట్టనున్నారు హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి నేడు ఉదయం 10.30 గంటలకు కోటిపల్లి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ ను సునీతా రెడ్డి ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి వికారాబాద్ లో నిర్మించిన జడ్పి నూతన కార్యాలయం గౌరవ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారితో ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు బషీరాబాద్ మండలం మర్పల్లిలో శివాలయం దగ్గర సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కావున ఆయాప్రాంతాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిదులు హాజరు కాగలరని ప్రార్థన.

## శామీర్‌పేట శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 25) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్‌పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.





భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు సాగిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ నియంతృత్వ, నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదురొడ్డి ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడిన వీరులందరికీ వందనాలు అంటూ నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి నివాళులు అర్పించారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ కన్వెన్షన్ లో ప్రజాస్వామ్యానికి చీకటి రోజు కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ పటోళ్ల విక్రం రెడ్డి, మేడ్చల్ కన్వీనర్ అమర మోహన్ రెడ్డి, మేడ్చల్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

కీసర,మేజర్ న్యూస్:

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## బోగారం విజయవంతమైన మహిళ శక్తి కార్యక్రమం





కీసర,మేజర్ న్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు ఆర్థికంగా ఎదుగాల్సిన అవసరం ఎంతైనా ఉందని బోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బోగారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహిళా శక్తి గ్రామసభ కార్యక్రమం జరిగింది. ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులని కేటాయించి మహిళలు స్వతహాగా అభివృద్ధి చెందేల కృషిచేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో రాబోయే రోజుల్లో మహిళలకు మీసేవ కేంద్రాలు, భోజనం క్యాంటీన్లు, చేపల వ్యాపారం, బర్రెలు, ఆవులు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారని తెలియజేశారు. మహిళ డ్వాక్రా సంఘాల సీ.సీ సుదర్శన్ రెడ్డి, గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీరామ్, మహిళా సంఘల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 25) :మద్యం మత్తులో ఓ వ్యక్తి భార్యతో గొడవపడి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్‌పేట మండలం తూముకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లికి చెందిన శేకర్ గౌడ్( 38) వృత్తి రీత్యా డ్రైవరు. మృతుడు మద్యానికి బానిసై, ఏ పని చేయకుండా ఇంట్లో ఉన్న డబ్బులని తీసుకెళ్ళి మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్య తో గొడవ పెట్టుకునేవాడు. ఆదివారం రాత్రి మృతుడు మద్యం మత్తులో ఇంటికి వచ్చి టీవీ విషయంలో ఇంట్లో తన భార్య తో గొడవ పడి భార్య, పిల్లల్ని కొట్టాడు. సోమవారం మృతుడు బయటకి వెళ్ళి తిరిగి మద్యాహ్నం సమయంలో మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. ఆదివారం రాత్రి జరిగిన గోడవని మనసులో పెట్టుకొని మరలా భార్యతో గోడవపడి, ఇంట్లోకి వెళ్ళి, లోపల నుండి తలుపు గడియ పెట్టు కొన్నాడు. చీరతో తాను ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పాఠశాలలోని విద్యార్థుల దాతల సహకారం అభినందనీయం

**▶▶ కాంగ్రెస్ నాయకుడు ఏకుల మహేందర్ ▶▶ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేసిన బండారు అలివేలు**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 25): ప్రభుత్వ పాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు సహకారం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు ఏకుల మహేందర్, ఉండేల బాబురావులు అన్నారు. మండలంలోని గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు నోట్ పుస్తకాలను మండళవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శోభలతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మన బడిని పవిత్రమైన గుడిలా భావించి పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సహకారం అదించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, బాల్‌రాజ్, విజయదుర్గ, శ్రీకాంత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనింగ్ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం

**–సీపీఎం చేవెళ్ల డివిజన్ ఇంచార్జీ అల్లి దేవేందర్**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 25) : అంతారం గ్రామంలో ఈనెల 27న మైనింగ్ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని సీపీఎం చేవెళ్ల డివిజన్ ఇంచార్జీ అల్లి దేవేందర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అంతారం రెవెన్యూ పరిధిలోని మైనింగ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్సార్ మినరల్స్ మైనింగ్ అంతారంలో దాదాపు 15ఏళ్లుగా నిర్వహిస్తుందని, మైనింగ్ వల్ల అంతారం, హస్తేపూర్ గ్రామాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. బస్టల్ తవ్వకాలలో బ్లాస్ట్ చేయడం వల్ల భూకంపం వచ్చినట్లు ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, ఎస్సార్ మినరల్ యాజమాన్యం కుమ్మక్కై బస్టల్ తవ్వకాలు జరుపుతున్నారని తెలిపారు. మైనింగ్ చుట్టుపక్కల ఉన్నటువంటి రైతుల బోర్లు ఎండిపోయాయని తెలిపారు. 27న జరిగే ప్రజాభిప్రాయసేకరణను అడ్డుకుంటామని, మైనింగ్‌ను రద్దు చేయకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పేదల ఇళ్ల నిర్మాణానికి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 25) : మండల పరిదిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం, అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా లో స్లాబ్ కొరకు సిమెంట్, స్టీల్ అందజేయడం జరిగింది. గ్రామానికి చెందిన నిరుపేద మిసాల మైసయ్య తండ్రి పోషయ్య ఇంటి స్లాబ్ కొరకు స్టీల్ సిమెంట్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇప్పించడం జరిగింది. తమ ఇంటి నిర్మాణానికి సహకారం అందజేసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మైసయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎన్నం మోహన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్,, వార్డ్ సభ్యులు మల్లేష్ గ్రామ యువకులు మధు, మహేష్ పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం

**★కళాశాల కోడ్ 12818తో దోస్త్ ఆన్లైన్ పోర్టల్ దరఖాస్తు..**

**★ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక**



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 25): 2024- 25 విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆన్లైన్ విధానం ద్వారా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనాయని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ రాధిక తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించే వారికి అన్ని విధాలా సదుపాయాలతో ఉన్నత డిగ్రీలు అనుభవం కలిగిన బోధనా సిబ్బంది కలిగి ఉండి బీఏ, బీకాం, బీఎస్సీ, కోర్సులతో నడుస్తున్న డిగ్రీ కళాశాల చదువులను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. అర్హత గల అభ్యర్థులు కళాశాల కోడు 12818 తో దోస్త్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసి అడ్మిషన్ల కోసం నమోదు చేసుకోవాలని డాక్టర్ రాధిక తెలిపారు.

# నేడు పాఠశాలలు బంద్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 25) :అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు బంద్‌కు పిలుపునిచ్చింది. నగర శాఖ కార్యదర్శి మహిపాల్ తెలిపారు. ప్రభుత్వ బడుల్లో సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు అదుపు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్‌కు పిలుపునిచ్చిందన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని తెలిపారు. పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్‌కు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, ప్రేమ్, పవన్, రేవంత్, ప్రవీణ తదితరులు ఉన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 25) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో మున్సిపల్ చైర్మెన్ కమిషనర్ ప్రవీణ్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు పెద్దపీత వేస్తున్నట్లు వివరించారు. ప్రజలు సైతం పారిశుద్ధ్య నిర్వాహణకు సహకరించాలని కోరారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా సత్వరమే పరిష్కారిస్తామని, ఈ మేరకు అధికారులతో చర్చిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ రైతు రుణమాఫీ నిర్ణయం హర్షదాయకం

**– బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 25): అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఏకకాలంలో 2లక్షల రూపాయల రైతు రుణమాఫీ హామికి కట్టుబడి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అన్నదాతల కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నట్లు మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య అన్నారు. ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామిని తూచా తప్పక అమలుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాపాలనకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఏక కాలంలో రుణమాఫీ అమలుచేయకపోవడంతో నేటికి రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు బ్యాంకుల్లో మగ్గుతున్నట్లు విమర్శించారు. రైతుపక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు రైతుల రుణాలన్ని మాఫీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం హర్షణీయమని, ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట నిలుపుకుంటుందని లక్ష్మయ్య ధీమా వ్యక్తం చేశారు.

## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 25) : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గత నాలుగు సంవత్సరాలు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లోనే హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది హెడ్ కానిస్టేబుల్‌గా సంవత్సరం పాటు సమర్థవంతంగా విధులు నిర్వర్తించి కడ్తాల్ పోలీస్ స్టేషన్‌కి బదిలీపై వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతిని మంగళవారం తలకొండపల్లి ఎస్ఐ ఎ శ్రీకాంత్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తనంతరం తన సహచర స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ఉంద్యోగస్తులు ఎక్కడ విధులు నిర్వహించిన తాము నిర్వహించే విధులపట్ల అంకిత భావంతో పనిచేసినట్లైతే ఉన్నత స్థానాలను పొందవచ్చని, బదిలీపై వెలుతున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి మరింత ఉన్నత స్థానంలో ప్రమోషన్ పొంది ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 25): మాడ్గుల మండలం ఆర్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వ్యాపారాలు, ఉద్యోగాల్లో రాణిస్తున్న పూర్వవిద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాజప్ప, పరమేశ్వర్, రఘుమారెడ్డి, గోవర్ధన్‌యాదవ్, జంగయ్య, నాగయ్య, ఖలీద్, ప్రేమలత, కురుమయ్య, రాజు, వెంకటయ్య, మంజులరాణీలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి పాదపూజతో గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా , ఉల్లాసంగా గడిపారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు సిరుసవాడ చంద్రశేఖర్, ఐశ్వర్, అమీర్, శ్రీకాంత్, గిరి, సంజీవ, మహేష్, రాజశేఖర్, అమర్, భాస్కర్‌రెడ్డి, పరమేష్, బీరయ్య, రాజు, సైదులు, సురేష్, అబ్బయ్య, శ్రీశైలం, మోహన్ పాల్గొన్నారు.

# మహిళలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాంబ శివరావు
- జిల్లాలో మహిళా సంఘాల ప్రత్యేక గ్రామ సభలు సక్సెస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 25): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి కార్యక్రమాలు చేపట్టారని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాంబ శివరావు అన్నారు. మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఆదేశానుసారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలోమంగళవారం ప్రత్యేక మహిళ గ్రామ సభలు నిర్వహించినట్లు సాంబశివ రావు తెలిపారు. ఆయన ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టబడిన మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక మహిళా గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామసభలలో మహిళా సంఘ సభ్యులు స్వయం సహాయక సంఘాల సభ్యులు అధిక మొత్తంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సంఘంలో లేని మహిళలను గుర్తించడం, వారిని సంఘాలలో చేర్పించడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, గుర్తించి వాటిని ప్రోత్సహించడం, కుట్టు కేంద్రాలు ఏర్పాటు, పాడి పరిశ్రమ ఏర్పాటు, పౌల్ట్రీ, మదర్ యూనిట్ల ఏర్పాటు, మిల్క్ పార్లర్లు, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ మహిళా క్యాంటీన్లు కుట్టు కేంద్రాలు ఏర్పాటు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వంటి తదితర యూనిట్లను ఎంపిక చేయుటకు గాను గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామ సభలలో స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళా శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని విద్యార్థులందరికీ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించడంలో సఫలీకృతులయ్యారనీ, రెండవ జత బట్టలు కూడా కుట్టడానికి తగు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మహిళా క్యాంటీన్లను ప్రోత్సహిస్తూ తెలంగాణ సచివాలయంలో రెండు క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే అందులో ఒకటి మేడ్చల్ మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం మేడ్చల్ జిల్లాకు గర్వకారణమన్నారు. అదేవిధంగా పబ్లిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు బస్టాండ్లు రైల్వే స్టేషన్ లో హాస్పిటల్స్ టూరిజం ప్రాంతాలు దేవాలయాలు ఇండస్ట్రియల్ ఏరియాలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తే తప్పనిసరిగా సఫలీకృతం అవుతాయన్నారు. మహిళచే నిర్వహించబడే స్టాల్స్ కు ఆదరణ లభిస్తుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ నెలాఖరు వరకు జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల నుండి లబ్ధిదారులను గుర్తించడం పూర్తి చేసి, జులై మాసము నుండి గ్రౌండింగ్ చేయడానికి తగు ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా ఏర్పడిన సంఘాలు సభ్యులకు గుర్తించి, వారిని గ్రూపులలో చేర్పించడం, బ్యాంకు అకౌంట్లు ఓపెన్ చేయడం, ఆన్లైన్లో నమోదు చేయించడం, పుస్తకాలు నిర్వహణకు బుక్ ఈ పర్సన్ గుర్తించి, వారికి ట్రైనింగ్ పూర్తి చేయడం వంటి కార్యక్రమాలను 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో చేర్చడం జరిగిందన్నారు. మేడ్చల్ జిల్లాలో ఇంకా 1,948 మందిని సభ్యులను గ్రూపులలో చేర్పించడానికి టార్గెట్గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 16 మినిసేవ కేంద్రాలు మహిళా శక్తిలో భాగంగా మహిళా సంఘం సభ్యులతో ఏర్పాటు చేయించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలోని 118 వి.వో లు, సభ్యులకు 2,613 యూనిట్లను 3,013 మంది సభ్యులకు ఇప్పించుటకు తగు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని సాంభశివరావు వివరించారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న శంకర్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 24): పేద విద్యార్థుల విద్యాభివృద్ధికై నిరంతర కృషి చేస్తామని గిరిజన మోర్చా జిల్లా సెక్రెటరీ శంకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం చౌడపూర్ మండల పరిధిలోని వాల్యా నాయక్ తండాలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన సొంత డబ్బులతో నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, చౌడపూర్ మండల గిరిజన మోర్చ అద్యక్షుడు పాండు నాయక్, యువజన సంఘం అధ్యక్షుడు హన్మంతు, భాస్కర్, జగన్, విశాల్, రాంజిత్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ స్తంభంను ఢీకొట్టిన డోజర్

- నేషనల్ హైవే సూపర్వైజర్, డ్రైవర్పై కేసు నమోదు



తాండూరు రూరల్, మేజర్న్యూస్ (జూన్ 25):
నేషనల్ హైవే రోడ్డు పనుల్లో విద్యుత్ స్తంభం ధ్వంసమైంది. ప్రమాదవశాత్తు వాహనాల రాక పోకలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కరన్ కోట్ పోలీస్ స్టే ఎన్ ఎస్ఐ విఠల్రెడ్డి కథనం ప్రకారం... తాండూరు మండలం రాంపూర్ సమీపంలోని అల్మాస్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నాయి. రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంను మట్టి చదును చేస్తున్న డోజర్ ఢీకొట్టింది.దీంతో విద్యుత్ స్తంభం ధ్వంసమై నెలకొరిగింది ।ప్రమాద సమయంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ ఏఈ వెంకట్ నాయుడు ఫిర్యాదు మేరకు హైవే సూపర్ వైజర్, డోజర్ డ్రైవర్పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. డోజర్ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకం

- పర్మిషన్ లేదంటున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- టిప్పర్ సీజ్.. స్టేషన్కు తరలింపు



రాంపూర్ గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలం నుంచి యంత్రాలతో తరలిస్తున్న మట్టి

తాండూరు రూరల్, మేజర్న్యూస్ (జూన్ 25): తాండూరు మండలం రాంపూర్ గ్రా మ శివారులోని ఓ వ్యవసాయ పొలం నుంచి అక్రమంగా మట్టి (మొరం) తరలిస్తున్నారు . మైనింగ్,రెవెన్యూ అధికా రుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా యథేచ్ఛగా టిప్పర్లతో మొరంను విక్రయిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. ఎన్ హెచ్ హైవే పనులకు తరలిస్తున్నారు . ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుకుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 9లో బంటు నారాయణ అనే వ్యక్తి వ్యవసాయ పొలం ఉంది. పొలం నుంచి ఇటాచీ యంత్రాంతో పెద్ద ఎత్తున టిప్పర్ల ద్వారా మొరంను నేషనల్ హైవే పనులకు తరలిస్తున్నారు. నేషనల్ హైవే పనులకు మొరం తరలించేందుకు రైతు వద్ద రెవెన్యూ,మైనింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేవు. ప్రతి రోజు వందల టిప్పర్లతో మొరంను హైవే పనులకు అక్రమంగా తరలిస్తున్నారు. మైనింగ్ శాఖకు రాయల్టీ చెల్లించి మట్టి తవ్వకాలు చేపట్టాలి...కానీ ఇప్పటి వరకు వేల టిప్పర్ల మొరం తరలించిన రాయల్టీ కట్టకుండానే దర్జాగా తరలించారు.

పర్మిషన్ పేరుతో బోల్తా.అయితే నారాయణ వ్యవసాయ పొలం నుంచి మట్టి (మొరం) తరలించేందు అనుమతి ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు రైతు గత నెలలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన రెవెన్యూ సిబ్బంది పూర్తి వివరాలతో మట్టి తరలించే విషయమై మైనింగ్ ఏడీకి నివేదిక సమర్పిం చారు . అయితే మైనింగ్ అధికారుల నుంచి మట్టి తరలిం చేందుకు ఎలాంటి అనుమతి లేదు. రాయల్టీ కూడా చెల్లించలేదు. కేవలం రెవెన్యూ సిబ్బంది మైనింగ్ అధికారులకు పంపిన నివేదిక కాఫీని చూపించి మట్టిని తరలిస్తున్నారు. తాండూరు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి నేషనల్ హైవే విభాగంలో పని చేస్తూ రెవెన్యూ,మైనింగ్ అధికారులను పర్మిషన్ పేరుతో బోల్తా కొట్టించాడు.



**కలెక్టర్కు ఫిర్యాదు చేస్తా...**

తాండూరు మండలం రాంపూర్ సమీపంలోని వ్యవసా య పొలం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మొరం తరలించే విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని తాండూరు డివిజన్ ఆర్డీఓ శ్రీనివాస్ రావు అన్నారు. కేవలం రెవెన్యూ
అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా మట్టిని ఎలా తరలిస్తారని హైవే అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల టిప్పర్లతో మట్టి తరలిస్తుంటే మైనింగ్ శాఖకు రాయల్టీ చెల్లించకపోవడం ఎంటని ప్రశ్నించారు. ఇప్పటి వరకు తవ్విన మొరం గుంతను పరిశీలించి పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు.

**స్టేషన్కు చేరిన మట్టి టిప్పర్...**

నేషనల్ హైవే పనులకు ఎలాంటి పర్మిషన్ లేకుండా తరలిస్తున్న మొరం టిప్పరు కరన్కోట్ పోలీసులు స్టేషన్కు తరలించారు. టిప్పర్ పత్రాలు,డ్రైవర్ లైసెన్స్ పరిశీలించారు. పొలం యజమాని దౌర్జానం...
రెవెన్యూ,మైనింగ్ అధికారుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా పొలం యజమాని మొరంను తరలిస్తున్నారు .అనుమతి పత్రాలు చూపించాలని కోరిన వారిపై దౌర్జాన్యానికి దిగుతున్నారు.గ్రామ సమీపంలో పెద్ద గుంత తవ్వి ప్రమాదాలకు దారితీస్తోందని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవర్లోడ్తో 'మట్టి తరలించ డంతో రాంపూర్ రోడ్డు ధ్వంసమైతుందని అన్నారు.



# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 24): రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బీంరెడ్డీ, సత్యహరిచంద్ర పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొనడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ అధ్యయంగా ముందుకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులకు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షుడు రాంలాల్, స్థానిక ఎంపీటీసీ ఆనందం, మండల నాయకులు మహేష్, బచ్చిరెడ్డి, దగ్గుల కృష్ణయ్య, రాజు నాయక్, మోత్కూరు వెంకటేష్, భరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

## చేసిన జిల్లా అధికారి సాయి బాబా


సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అధికారి సాయిబాబా

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 24)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మాత శిశు సంరక్షణ న్యూట్రిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిబాబా మంగళవారం కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో సరైన వైద్యం అందుతున్నాద లేదా అని పేషంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్ మాధురిని అడిగి తెలుసుకున్నారు. నెలకు ఎన్ని కాన్పులు అవుతున్నాయి అని అడిగారు. కాన్పులకు సంభందించిన ఎమర్జెన్సీ మందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆసుపత్రిలోని అన్ని రూంలను పరిశీలించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మూడు నెలలలోపే వాళ్ళ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఐరన్ కాల్షియం టాబ్లెట్స్ తీసుకోవాలని 3 నెలల్లో మొదటి డోస్ టిడి5 నెలలలోపు రెండవ టిడి ఇంజెక్షన్స్ తీసుకోవాలని చెప్పారు. రక్తం తక్కువగా ఉన్నవారికి ఆసుపత్రిలో ఐరన్ సుక్రోజ్ ఎక్కించుకోవాలని, క్రమం తప్పకుండా గర్భిణీ లు అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలనీ అలాగే స్కానింగ్ టెస్టులు చేయించుకోవాలని వీటి ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ ఎదుగుదల గురించి పూర్తిగా తెలుసుకోవచ్చు అని చెప్పారు.గర్భిణీ లు ఆరోగ్యం గా ఉండాలంటే అన్ని రకాల ఆకు కూరలు కూరగాయలు పండ్లు కోడిగుడ్లు మాంసం తినాలని సూచించారు. హైరిస్క్ కాన్పులను ముందుగానే గుర్తించి పెద్దాసుపత్రులకు పంపాలని చెప్పారు. కాన్పు తర్వాత రెగ్యులర్ విజిట్స్ చేయాలని ఏఎన్ఎం, ఆశ కార్య కార్ధలను సూచించారు. అనంతరం బండవెల్కి చర్ల ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాజీహుద్దీన్, డాక్టర్ మాధురి, డాక్టర్ప్రశాంతి, సిహెచ్ఓ చంద్రప్రకాష్, సూపర్వైజర్స్, సిబ్బంది స్వరూప రాణి, రత్నలత, విజయ లక్మి, నవీన్, రమేష్, ప్రశాంత్, సిరాజ్, ఆయా యాదమ్మ, చంద్రకళ, సుజాత, ఆశ కార్యకర్తలు పుష్ప, మంజుల, రాధ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డిని విమర్శిస్తే ఊరుకోం



మహేశ్వరం ,మేజర్ న్యూస్ (జూన్ 25): మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విమర్శిస్తే ఊరుకోబోమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని, అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణం కోసం స్థలాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ గుర్తుపై గెలిచి న మీకు వైస్ ఎంపీపీగా అవకాశం కల్పించిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కిందని, తర్వాత ఇంచార్జ్ ఎంపీపీగా అవకాశం కల్పించారని అన్నారు. సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని, బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ భూకబ్జాలకు అక్రమార్కాలకు పాల్పడలేదని ఎవరు అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడ్డారో సమయం వచ్చినప్పుడు అన్ని బయటకు తీస్తామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి ప్లాట్లు గాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని తీసుకోలేదని, గూడు లేని నిరుపేదల కు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపీపీ పదవి అయిపోతుందన్న బాధతో సబితా ఇంద్రారెడ్డి పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మెగావత్ రాజు నాయక్, ఆనందం, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డిపో మేనేజర్ బక్షి నాయక్


ఎస్పికి పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 25)ః వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డిని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వికారాబాద్ బస్ డిపో మేనేజర్ బక్షి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి బొకె అందజేశారు.

# దళితునిపై దాడి...

## నిరసన వ్యక్తం చేసిన కుల సంఘులు

• నిందితున్ని వెంటనే అదుపులోకి తీసుకోవాలి



షాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 25) : షాబాద్ మండలం కేసారం గ్రామంలో దళిత బాలుడిపై నిన్న జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలోని అన్ని దళిత సంఘాలు తమ మద్దతును తెలిపాయి.మంగళ వారం షాబాద్ మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలు సుమారు గంట సేపు ధర్నా చేపట్టారు.ఈ సమయంలో రవాణా కొంత సేపు స్తంభించింది.ఈ ధర్నా సందర్భంగా అల్లి దేవేందర్, బిసి సేన అధ్యక్షుడు బర్క కృష్ణ, అల్ ఇండియా అంబేద్కర్ యూత్ అద్యక్షుడు బ్యాగరి రాజు,చౌక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ...బాలుడిపై జరిగిన దాడికి వెంటనే నిందితున్ని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేసు నమోదు అయినప్పటికి నిందితున్ని ఎందుకు అరెస్టు చేయలేదని షాబాద్ సిఐ కాంతా రెడ్డినీ ప్రశ్నించడం జరిగింది.అరెస్టు చేసేంత వరకూ ధర్నా చేస్తామని చెప్పారు. అనంతరం సిఐ కాంతా రెడ్డి మధుసూదన్ రెడ్డినీ రేపటిలోగా అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో కుల సంఘాలు ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన చేవెళ్ల పోలీసులు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 25)మతిస్థిమితం లేని మహిళలకు చేవెళ్ల పోలీస్ స్టేషన్ చేవెళ్ల పోలీస్ స్టేషన్ పెట్రోల్ మొబైల్ సిబ్బంది మంజుల, జావిద్, అశోక్ లు మానవత్వం చాటుకున్నారు. మతిస్థిమితం లేని మహిళా బట్టలు చినిగిపోయి కనిపించడంతో వారు మహిళా దగ్గరికి వెళ్లి కొత్త బట్టలు వేయించి తీసుకెళ్లారు. చేవెళ్ల పెట్రోల్ పోలీసులు మతిస్థిమితం లేనిపై చూపించిన ప్రేమకు పలువురు అభినందించారు. పోలీసులు శాంతిభద్రతల తో పాటు ప్రజాసేవలో పాలుపంచుకోవడం గర్వించదగ్గ విషయమని చేవెళ్ల ప్రజలు పోలీస్ సిబ్బందిని మెచ్చుకున్నారు.

# రేపు కొత్త జడ్పి భవనం ప్రారంభోత్సవం

• రాష్ట్రంలోనే మొదటి కార్యాలయంగా రికార్డు
• ఫలించిన సునీతా మహేంధర్ రెడ్డి కృషి
• ప్రారంభించనున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
• హాజరు కానున్న ఎమ్మెల్యేలు, జడ్పిటీసీలు, ఎంపీపీలు



వికారాబాద్ మేజర్న్యూస్ (జూన్ 05)ః ఎట్టకేలకు హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ సునితమహేందర్ రెడ్డి కృషి ఫలించబోతుంది. జిల్లా పరిషత్ నిధులు రూ.5 కోట్లతో నిర్మించిన నూతన భవనం నేడు ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. వికారాబాద్- పరిగి మార్గంలో నిర్మించిన జడ్పి నూతన కార్యాలయ ప్రారంభానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ముఖ్య అతిథిగా రానున్నారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన నిర్మాణం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తిచేశారు. ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి, చీఫ్ విప్ పట్నం మహేంధర్ రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జడ్పిటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొంటారని సునీతారెడ్డి తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధరకాస్తుల ఆహ్వానం

### డిఇఓ ఐ. విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 25)ః రెండు సంవత్సరాల డీఈఐఈడీ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్), డీపిఎస్ఈ (డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశానికి ఈ నెల జూన్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ.విజయ కుమారి తెలిపారు. అర్హత పరీక్షలో అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు 45 శాతం మార్కులు పొంది ఉండాలని, 01-09-2024 నాటికి 17 ఏళు నిండిన వారు ధరఖాస్తు చేసుకోవాలని, జులై 10న ఆన్లైనలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.వివరాలకు http://deecet.cdse.telangana.in సందర్శించాలని డిఇఓ విజయ కుమారి కోరారు.

## అంతర్జాతీయ టార్గెట్ బాల్ జట్టులో ప్రతిభ చాటిన పల్లవి విద్యార్థులు

• విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ మల్క కొమురయ్య, డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపల్ తనూజ


విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ తనూజ

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 25)ః
టార్గెట్ బాల్ ఇంటర్నేషనల్ టీంలో పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్ విద్యార్థులు చోటు దక్కించుకున్నారు. జూలై 9 నుంచి 12 వరకు నేపాల్ ఖాట్మాండులో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తనూజ తెలిపారు. పాఠశాల నుంచి ఎంపికైన వారిలో 9వ తరగతి విధ్యార్థిని కొక్కుల మౌక్తిక, పదవ తరగతి విద్యార్థులు ఆవుల సహర్ష్, సక్కి యశవర్ధన్లు ఉన్నారు. జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటిన వీరు అంతర్జాతీయ జట్టులో చోటు సంపాదించడం పట్ల పాఠశాల చైర్మన్ మల్క కొమరయ్య, డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపాల్ తనూజలు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుదైన అవకాశంతో పాఠశాలకు మంచి పేరు దక్కిందన్నారు. ఈ అవకాశం దక్కడం వెనుక ఎంతో కఠోర శ్రమ, దాగి ఉందన్నారు. అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.